GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assessments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
బుధవారం 07-10-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## గడ్డి మందు వినియోగంపై కలకలం..!!

- సూరారం పంచాయతీలో కలుపు మందు పిచికారీపై ప్రశ్నలు
- ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా వినియోగానికి అనుమతి ఎవరిచ్చారు?
- ఏ నిబంధనల ప్రకారం మందును పిచికారీ చేశారు?
- కొనుగోలు, వినియోగానికి సంబంధించిన రికార్డులు ఎక్కడ?

7

## 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో అల్పాహారం.. ప్రపంచంలో ఎక్కడా లేదు



- తెలంగాణలోనే తొలిసారి.. విద్యార్థుల పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి
- సంక్షేమం ఉచితం కాదు.. రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి పెట్టుబడి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- బీఆర్‌ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదు.. మళ్లీ ఎందుకు వస్తారో చెప్పాలి

8



ఖాజాగూడ Sy.No. 27/1

CRIME MIRROR Investigative News

- RTIలో ప్రభుత్వ భూమి.. పర్మిషన్లు లేవు..! మరి 27/1లో భవనం ఎవరి ధైర్యంతో..?
- బిల్డర్ బలం ముందు సీఎంసీ, రెవెన్యూ అధికారుల ధైర్యం బలహీనమైందా..?
- ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు.. భవనాన్ని చూస్తూ ఎందుకు మౌనం..?
- ఖాజాగూడ 27/1లో అసలు ఆట ఎవరిది..?
- మౌనం వీడితే బయటపడేది భూమి నిజమా..? లేక పత్రాల మాయాజాలమా..?

# ఖాజాగూడ 27/1లోని ప్రభుత్వ భూమి పై వీడని మిస్టరీ..?

RTI
ప్రభుత్వ భూమి ✓
పర్మిషన్లు లేవు ✓
NO PERMISSIONS

మా వెనుకే పెద్దోళ్లున్నారు.. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు..!?

కోట్ల విలువైన ప్రభుత్వ పై అధికారులు స్పందిన వచ్చేంత వరకు కథనాలు ఆగవు...

నిఘా వ్యవస్థ నిద్రిస్తే... క్రైమ్ మిర్రర్ కాపుకాస్తుంది.

2

# ఖాజాగూడ 27/1లోని ప్రభుత్వ భూమి పై వీడని మిస్టరీ..?




GOVERNMENT OF TELANAG
REVENEUE DEPARTMENT

Deputy Collectora
Serilingampally

RTI/C/03/2026-193

Dt.12.08.202

ENDORSEMENT

Sub:- RTI -Ranga Reddy District – RTI Petition filed by Sri Peraboina Anjaneyulu R/o Hyd -Certain information sought for – Reg.

Ref:-1. A/o Sri Peraboina Anjaneyulu R/o Hyd.

<<<>>>

Through the reference cited, wherein the RTI petitioner Sri Peraboina Anjaneyulu R/o Hyd has requested to furnish the following information:

| Sl. No | Information Sought | Reply |
|---|---|---|
| 1 | 1.Survey No. 27/1యొక్క మొత్తం విస్తీర్ణం ఎంత?<br>9. Survey No. 27/1 , భూమి ప్రభుత్వ భూమి,పోరంబోకు భూమి,Assigned land, Ceiling land, Wakf Land లేదా Private Patta Land అనే విషయంపై రికార్ధుల ఆధారంగా వివరాలు అందించండి.<br>1. | A copy of pahani for year 1974-75 in respec Sy.No.271/ of Khajaguda is hereby furnished. |
| | 2. Survey No. 27/1 యొక్క Sethwar ...నీ అందించండి?<br>...vey No. 27/1 యొక్క Wasool ...నీ అందించండి? | A co... applic... |

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ స్టేట్ బ్యూరో:** ఖాజాగూడ సర్వే నంబర్ 27/1పై వరుస కథనాలతో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నా.. మరోవైపు క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితిలో మార్పు కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయానికి =× ద్వారా కోరిన సమాచారానికి వచ్చిన సమాధానం ఇప్పుడు ఈ వ్యవహారంలో కీలక ఆధారంగా మారింది.

## RTI సమాధానమే ఇంత క్లారిటీ ఇస్తుంటే..!

సర్వే నంబర్ 27/1కు సంబంధించి రెవెన్యూ అధికారుల =× సమాధానంలో భూమి ప్రభుత్వ భూమిగా ఉందని, కోర్టు కేసులకు సంబంధించిన సమాచారం లేదని, బిల్డింగ్ పర్మిషన్లు/అనుమతులు లేవని పేర్కొన్నట్లు రికార్డులు సూచిస్తున్నాయి. మరి... ప్రభుత్వ భూమి..! కోర్టు కేసు లేదట..!బిల్డింగ్ పర్మిషన్ లేదట..! అయితే అదే స్థలంలో ఇంత భారీ నిర్మాణం ఎలా నిలిచింది..? ఇదే ఇప్పుడు అసలు ప్రశ్నగా మారింది.

## సిఎంసి, రెవెన్యూ అధికారుల మౌనం.. ఎవరి కోసం..?

ఈ వ్యవహారంపై ఇన్ని ప్రశ్నలు తలెత్తుతున్నా సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో స్పందించకపోవడం ఎందుకు? నిర్మాణం అక్రమమైతే చర్యలు తీసుకోండి..! చట్టబద్ధమైతే అనుమతులు చూపించండి..! భూమి ప్రైవేట్‌దైతే రికార్డులు బయటపెట్టండి..! కానీ ప్రభుత్వ భూమి, పర్మిషన్ లేదన్న సమాధానం, క్షేత్రస్థాయిలో భారీ నిర్మాణం --- ఈ మూడు అంశాలు ఒకేసారి ఉన్నప్పుడు మౌనం వహించడం మాత్రం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.

## పర్మిషన్ లేదంటే.. నిర్మాణాన్ని ఆపేది ఎవరు..?

ఒకవైపు రెవెన్యూ శాఖ నుంచి ఇలాంటి సమాచారం వస్తుంటే.. మరోవైపు నిర్మాణం కొనసాగుతుంటే సంబంధిత సిఎంసి అధికారులు ఏం చేస్తున్నారు? కేవలం కార్యాలయంలో ఫైళ్లు చూస్తే సరిపోతుందా..? స్థల పరిశీలన చేశారా..? నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చారా..? అనుమతులు లేవని నిర్ధారణ అయితే పనులు నిలిపివేశారా..? "చూస్తూ ఉండటమే" అధికారుల విధానమా..?

## మా వెనుక పెద్దోళ్లున్నారు.. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు..!?

ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న కొందరు వ్యక్తులు తమ వెనుక పెద్దల అండ ఉందని, "మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు" అంటూ ధీమాగా చెప్పుకుంటున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అది నిజమా..? లేక తమ ప్రభావాన్ని చూపించేందుకు చేస్తున్న ప్రచారమా..? నిజమైతే ఆ పెద్దలు ఎవరు..? అధికారులు ఈ విషయాన్ని కూడా విచారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**అసలు ఆ భారీ నిర్మాణం వెనుక ఉన్న బిల్డర్ ఎవరు..?**

ఇంతటి విలువైన భూమిలో భారీ నిర్మాణం చేపడుతున్న బిల్డర్/డెవలపర్ ఎవరు..?ఆయనకు భూమిపై హక్కు ఎలా వచ్చింది..? హక్కుకు ఆధారం ఏమిటి..? సేల్ డీడ్ ఎలా వచ్చింది..? లింక్ డాక్యుమెంట్లు ఏమిటి..? ా=ా ప్రక్రియలో ఏ పత్రాలు సమర్పించారు..? ఇవన్నీ ఒకదానితో ఒకటి సరిపోల్చితే అసలు వ్యవహారం బయటపడే అవకాశం ఉంది.

## కలెక్టర్ దృష్టి సారించాల్సిన సమయం వచ్చిందా..?

సర్వే నంబర్ 27/1పై రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, కోర్టు రికార్డులు, ా=ా వివరాలు, నిర్మాణ అనుమతులను సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను తేల్చాలని ప్రజలు కోరుతున్నారు. ఒకవేళ పత్రాలు నకిలీవిగా తేలితే బాధ్యులపై చర్యలు ఎవరు తీసుకుంటారు..? ఒకవేళ అనుమతులు లేకుండానే నిర్మాణం జరిగితే ఇప్పటివరకు చర్యలు తీసుకోని అధికారుల బాధ్యత ఏమిటి..? ఒకవేళ ఎవరి ప్రభావంతోనైనా అధికారులు మౌనం వహించి ఉంటే.. ఆ ప్రభావం వెనుక ఉన్నది ఎవరు..?

**సేల్ డీడ్లు నిజమా..? పత్రాల వెనుక మాయాజాలమా..?**

ప్రభుత్వ భూమిగా రెవెన్యూ శాఖ చెబుతున్న భూమికి ప్రైవేట్ హక్కులు ఎలా వచ్చాయన్నదే మరో పెద్ద ప్రశ్న. సేల్ డీడ్‌కు మదర్ డాక్యుమెంట్ ఏది..? లింక్ డాక్యుమెంట్లు ఎక్కడ..? రిజిస్ట్రేషన్ సమయంలో ప్రభుత్వ భూమి అంశం పరిశీలించారా..? పత్రాల్లో ఏవైనా తేడాలు ఉంటే వాటి నిజానిజాలను రిజిస్ట్రేషన్ శాఖ, రెవెన్యూ శాఖ, న్యాయ నిపుణులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. కోట్ల విలువైన ప్రభుత్వ పై అధికారులు స్పందన వచ్చేంత వరకు.. కథానాలు ఆగవు...

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే... క్రైమ్ మిర్రర్ కాపుకస్తుంది...**

**అధికారుల మౌనం వెనుక అసలు కారణం ఏమిటీ అనేది రేపటి కథనం తో మీ ముందుకు...**



| S.No. | Name of the District | Name of the Mandal | Name of the Village | Sy.No. & Sub-Division (If any) | Town Sy.No. (If applicable) | House No. (If applicable) | Extent (Sq.Yards) | State Government/ Central Government |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 15 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 22/AA/2 | - | - | 3267 (0-27) | Sarkari - State Government |
| 16 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 23 | - | - | 14278 (002-38) | Sarkari - State Government |
| [illegible] | Ranga Reddy | Serilingampally | Khajaguda | 27/1 | - | - | 146168 (30-08) | Stadium - State Government |
| 18 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 27/2/A | - | - | 9680 (2-00) | Poramboke - State Government |
| 19 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 27/3 | - | - | 24200 (5-00) | Poramboke - State Government |
| 20 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 28 | - | - | 154759 (31-39) | Gairan - State Government |
| 21 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 28/1 | - | - | 24200 (5-00) | Pacific Hospital - State Government |
| 22 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 28 | - | - | 178959 (26-39) | Gairan (22-22) - State Government<br>Customs Dept (3-00) - Central Government<br>CGG (1-17) - Central Government |
| 23 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 158 | - | - | 121 (0-01) | Sarkari - State Government |
| 24 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 161 | - | - | 3267 (00-27) | Khabarastan - State Government |

ISSUED ONCE

DC & TAHSILDAR
SERILINGAMPALLY MANDAL
Deputy Collector & Tahsildar
Seri Lingampally Mandal
Ranga Reddy District.

REVENUE DIVISIONAL OFFICER
RAJENDRANAGAR DIVISION

ADDL. COLLECTOR (Rev.)
RANGAREDDY DISTRICT

COLLECTOR
RANGAREDDY DISTRICT



## ఆర్టీసీ యూనియన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ, అక్టోబర్ 06 (క్రైమ్ మిర్రర్):** కోదాడ ఆర్టీసీ డిపోలో జరుగుతున్న ఆర్టీసీ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న ఆర్టీసీ యూనియన్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె డిపోలోని ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులను కలిసి యూనియన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి డిపో పరిధిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. యూనియన్ ఎన్నికల్లో కార్మికుల సంక్షేమం, ఉద్యోగుల హక్కులు, వారి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, విధి నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, ఉద్యోగ సంబంధిత అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధితో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. అనంతరం యూనియన్ నాయకులు, కార్మికులు, ఉద్యోగులతో ఎమ్మెల్యే సమావేశమై ఎన్నికల నిర్వహణ, యూనియన్ కార్యకలాపాలు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఆర్టీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టీసీ యూనియన్ ప్రతినిధులు, నాయకులు, కోదాడ ఆర్టీసీ డిపో ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సంక్షేమం, సాధికారతకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత: కొండపల్లి శ్రీధర్ రెడ్డి

**ఎన్నికల హామీ మేరకు దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచాలి: కొండపల్లి శ్రీధర్ రెడ్డి**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదినం సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని, ప్రధాని నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు బీజేపీ ఆధ్వర్యంలో నెలరోజులపాటు నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనాన్ని నేలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో ఎవరికీ తీసిపోరని, వారికి సరైన అవకాశాలు, ప్రోత్సాహం, సహకారం అందిస్తే అన్ని రంగాల్లోనూ తమ ప్రతిభను చాటగలరని అన్నారు. దివ్యాంగుల సంక్షేమం, ఆత్మగౌరవం, స్వావలంబన కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దివ్యాంగుల సంక్షేమ పథకాలు, వారికి అందుతున్న సహాయాలు, విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో స్వయం ఆధారితంగా ఎదగాలని శ్రీధర్ రెడ్డి ఆకాంక్షించారు.

**ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి, వారి ఓట్లు తీసుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకపోవడం బాధాకరమని శ్రీధర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. “దివ్యాంగులు ఎవరి దయాదాక్షిణ్యాల కోసం ఎదురుచూసే పరిస్థితి రావద్దు. వారు కూడా ఈ సమాజంలో గౌరవంగా, ఆత్మగౌరవంతో జీవించే హక్కు కలిగిన పౌరులు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం




నిలబెట్టుకుని దివ్యాంగుల పెన్షన్‌ను వెంటనే రూ.6,000కు పెంచాలి. దివ్యాంగులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. పెన్షన్ రూ.6,000కు పెంచే వరకు దివ్యాంగుల పక్షాన బీజేపీ పోరాడుతుంది. అవసరమైతే దివ్యాంగులతో కలిసి ఉద్యమాన్ని చేపడతాం” అని శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. దివ్యాంగుల కష్టాలను, వారి కుటుంబాల ఆవేదనను రాజకీయ లెక్కలుగా చూడకుండా మానవీయ కోణంలో ప్రభుత్వం స్పందించాలని ఆయన కోరారు. దివ్యాంగుల కన్నీళ్లు తుడిచే వరకు, వారి హక్కుల కోసం బీజేపీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు నెలరోజులపాటు నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ ద్వారా సమాజంలోని వివిధ వర్గాలకు చేరువై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం దివ్యాంగులతో శ్రీధర్ రెడ్డి ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దివ్యాంగులకు స్వయంగా స్వల్పాహారాన్ని వడ్డించి, వారితో ఆత్మీయతను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షుడు పాగతి సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ చైర్మన్ చలమయ్య, బీజేపీ జిల్లా నాయకులు నున్న రవికుమార్,



# స్మార్ట్ రేషన్ కార్డులు అందజేత

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండలములోని జక్కలవారిగూడెం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు మంగళవారం సర్పంచ్ జక్కల రేవతి-మహేష్, గ్రామ పాలన అధికారి బొల్లెద్దు లింగ స్వామి,గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.సునీత ,పాలకవర్గ సభ్యులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.వార్డు సభ్యులు జక్కల శంకర్ ,జక్కల కృష్ణ ,రేషన్ డీలర్ కొమ్ము సైదులు గ్రామస్తులు పాల్గొన్నారు

# భానూరు అభివృద్ధికి బిడిఎల్ సహకరించాలి

**సీఎస్ఆర్ నిధులతో మౌలిక వసతులు కల్పించాలి: ఎమ్మెల్యే జిఎంఆర్**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 16:** భానూరు గ్రామ సమగ్ర అభివృద్ధికి బిడిఎల్ పరిశ్రమ యాజమాన్యం సీఎస్ఆర్ నిధులు కేటాయించి సహకరించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. మంగళవారం భానూరు గ్రామ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి బిడిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంపత్‌కుమార్‌ను ఆయన కలిశారు. ఈ సందర్భంగా గ్రామం, పరిసర ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. కంచర్లగూడెం ప్రాథమిక పాఠశాలకు నూతన భవనం, స్మశానవాటిక అభివృద్ధి, భానూరు--కంచర్లగూడెం బీటీ రోడ్డు మరమ్మతులకు సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే బిడిఎల్‌లో గత 25 ఏళ్లుగా పనిచేస్తున్న భానూరు గ్రామానికి చెందిన కార్మికులను తొలగించి వారి స్థానంలో కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించే పరిస్థితి ఉందని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న కార్మికుల పట్ల మానవీయంగా వ్యవహరించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి ఈడీ సంపత్‌కుమార్ సానుకూలంగా స్పందించినట్లు జిఎంఆర్ తెలిపారు. త్వరలో సీఎస్ఆర్ నిధులు కేటాయించి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు దశరథరెడ్డి, వెంకటరెడ్డి, వార్డు సభ్యులు ప్రవళిక నరేందర్, రవీందర్‌రెడ్డి, నితీష మాణిక్యం, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాస్, పాండు, ముత్తిరెడ్డి, తిరుపతి, శివయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



# సుప్రియ మృతదేహం స్వదేశానికి రప్పించేందుకు ఖమ్మం ఎంపీ చొరవకు స్పందన

- **రఘురాం రెడ్డి లేఖతో కదిలిన అమెరికా కాన్సులేట్**
- **రెండు రోజుల్లో మృతదేహాన్ని అప్పగించే అవకాశం**
- **ఢిల్లీలో ఉండి ఎంబసీ ఉన్నతాధికారులతో పర్యవేక్షిస్తున్న రామసహాయం**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సింహాద్రినగర్‌కు చెందిన కొదుమూరు సుప్రియ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఎంపీ మెయిల్ కు స్పందించిన అమెరికాలోని భారత కాన్సులేట్.. మృతదేహాన్ని త్వరగా భారత్‌కు తరలించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చింది. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న ఎంపీ రఘురాం రెడ్డి అక్కడి నుంచి ఎంబసీ ఉన్నతాధికారులతో సంప్రదిస్తూ మృతదేహం తరలింపు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు.

**రెండు రోజులుగా ఎంపీ రఘురాం రెడ్డి కృషి**

సుప్రియ మృతదేహాన్ని త్వరగా స్వదేశానికి తరలించాలని కోరుతూ ఎంపీ రఘురాం రెడ్డి ఈ నెల 4న కాన్సులేట్‌కు మెయిల్ పంపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతోపాటు కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, అమెరికాలోని భారత రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపారు. హైదరాబాద్‌లోని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ అధికారులతోనూ మాట్లాడి ప్రక్రియను వేగవంతం చేయాలని కోరిన విషయం విదితమే.

**పోస్టుమార్టం పూర్తయినట్లు తెలిపిన కాన్సులేట్**

ఎంపీ మెయిల్ కు స్పందిస్తూ.. పోస్టుమార్టం పూర్తయిందని అమెరికాలోని భారత కాన్సులేట్ జనరల్ ఎం. ఆనంద్ ప్రకాశ్ తెలిపారు. అమెరికా అధికారులు మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేసే, ఎంబామింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారని, రెండు రోజుల్లో మృతదేహాన్ని అప్పగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అనంతరం భారత్‌కు తరలించే రవాణా ఏర్పాట్లను కాన్సులేట్ సులభతరం చేయనుంది.సుప్రియ భర్త కొదుమూరు రంజిత్‌తో కాన్సుల్ జనరల్ మాట్లాడి సానుభూతి తెలిపారు. సంబంధిత కాన్సులేట్ అధికారి ఫోన్ నంబర్‌ను ఆయనకు అందజేశారు. మరోవైపు ఎంపీ రఘురాం రెడ్డి సుప్రియ తల్లిదండ్రులతో సోమవారం ఫోన్‌లో మాట్లాడి పరామర్శించగా..మృతదేహాన్ని త్వరగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు అన్ని ప్రయత్నాలు కొనసాగిస్తామని ఈమేరకు మంగళవారం ఓ ప్రకటనలో భరోసా ఇచ్చారు.



Kind attention:

**Shri R. Raghuram Reddy,**

**Hon'ble MP (Lok Sabha), Khammam.**

Dear Sir,

Kindly refer to your letter dated 4 October 2026 regarding repatriation of mortal remains o Mrs. Kodumuru Supriya, who died in an accident in Missouri, USA.

2. The Consulate is in touch with the family of the deceased as well as with local Indian community regarding repatriation formalities. I also spoke with Shri Kodumuru Ranjith and conveye deep condolences to him on the tragic demise of his wife. I have assured him of all possible help in the process.

3. Autopsy of the body has been done. The US authorities will issue a death certificate and handover the body after embalming it. We are expecting it to be done in two days' time while we are trying to expedite it. The Consulate will facilitate further transport of the mortal remains. Mobi number of the Consulate official has been shared with Shri Ranjith for ease of coordination.

# ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి కేడర్ క్లాసులు జయప్రదం చేయండి

**సంస్థాన్ నారాయణపురం:** కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అని పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. సోమవారం రోజునా పుట్టపాక అమరవీరుల భవనంలో ప్రజానాట్యమండలి జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులు అక్టోబర్ 8న చౌటుప్పల్ కందాల రంగారెడ్డి భవనంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,పిఎన్ఎం జిల్లా ఉపాధ్యక్షులు గుండు నరసింహ మాట్లాడుతూ ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి కేడర్ క్లాసులు జయప్రదం చేయండి కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అని పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. సోమవారం రోజునా పుట్టపాక అమరవీరుల భవనంలో ఈ సందర్భంగా ముత్యాలు, మాట్లాడుతూ ప్రజానాట్యండలి జిల్లా కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు, కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కళాకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి నెలలు గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిన విధంగా ఉన్నది వృత్తి కళాకారులకు 5వేల,రూపాయలు పింఛను ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఈ జిల్లాలో ఉన్నటువంటి




జానపద వృత్తి కళాకారుల సమస్యల పరిష్కారంకై చలో కలెక్టరేట్ నిర్వహిస్తాం మని హెచ్చరించారు కళాకారులైనటువంటి చిందు,యక్షగానం, కోలాటం, బాగోతం, భజన కళాకారులకు, ప్రభుత్వం గుర్తించి కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని లేనియెడల జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు కాలుకు గజ్జ కట్టి చేత డప్పు పట్టి భుజాన గొంగడి వేసి పాలకుల విధానాలను ఆటపాటల ద్వారా కళాకారులను సమీకరించి ప్రభుత్వ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పిట్ట గలయ్య మండల అధ్యక్షులు బోయిన మల్లేష్ మండల కమిటీ సభ్యులు పంకెర్ల యాదయ్య ముంత కృష్ణ గాజుల అంజయ్య అదేవిధంగా మహేష్ రామచంద్రయ్య సుక్క స్వామి తదితరులు పాల్గొన్నారు..

# మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అరుణ



**ం సతీమణిని సత్కరించటం సంతోషంగా ఉంది: చండూరు మున్సిపల్ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** మండల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను అభినందిస్తూ, వారికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేసి ఘనంగా సన్మానించే కార్యక్రమం మంగళవారం చండూరులో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని బంగారిగడ్డ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న రావిరాల అరుణ మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసి అభినందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. తాను ఈ సంవత్సరమే చండూరు మున్సిపల్ చైర్మన్ అవటం ఇదే సంవత్సరం తన సతీమణి కూడా మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికవటం అందులో తాను ముఖ్యఅతిథిగా వచ్చి తనని సన్మానించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా చైర్మన్ కోడి శ్రీనివాసులు అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి. యాదగిరి, మండల విద్యాధికారి ఊట్కూరు సుధాకర్ రెడ్డి, తుమ్మలపల్లి సర్పంచ్ బోయపల్లి రాజేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సాగర్‌రెడ్డి , ఉపాధ్యాయ సంఘాల మండల అధ్యక్షులు, ఎంఆర్సీ సిబ్బంది మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.అవార్డులు అందుకున్న ఉపాధ్యాయుల వివరాలు:

- రావిరాల అరుణ -- స్కూల్ అసిస్టెంట్, తెలుగు
- ఎస్.కె. మజీద్ -- స్కూల్ అసిస్టెంట్, తెలుగు
- అనిల్ కుమార్ -- స్కూల్ అసిస్టెంట్, ఇంగ్లీష్
- కే. సత్యవతి -- ఎస్జీటీ
- ఎన్. అనిత -- ఎస్జీటీ
- బి. చైతన్య -- ఎస్జీటీ
- కే. శరత్ బాబు -- ఎస్జీటీ
- జి. శ్రీనివాసులు -- ఎస్జీటీ
- కె. అనిత -- ఎస్జీటీ
- ఆర్. చౌకీసింగ్ -- ఎస్జీటీ
- ఆరంజ్యోతి -- కేజీబీవీ



## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో.. ద్వితీయ స్థానంలో నిలిచిన ఖమ్మం జిల్లా బాలికల జట్టుకు అభినందన

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఈనెల రెండో తేదీ నుంచి ఐదో తేదీ వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో జరిగిన సబ్ జూనియర్ బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో రెండో స్థానంలో నిలిచిన ఖమ్మం జిల్లా జట్టును రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం అభినందించారు. ఇటీవలే మంత్రి పొంగులేటి తరఫున క్రీడాకారులకు జెర్సీలు అందజేశామని, బాలికలు ఈ విజయాన్ని అందుకోవడం సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ క్రిస్టఫర్ బాబును, క్రీడాకారులను సత్కరించారు.

## ఎమ్ ఎస్ ఎఫ్ జాతీయ సదస్సుకు శేర్లింగంపల్లి నుండి భారీగా తరలిన మాదిగ విద్యార్థులు...




**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మార్పీఎస్ లో భాగమైన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎం ఎస్ ఎఫ్ ) జాతీయ సదస్సుకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు బయలుదేరారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (ఎచ్ సీ యు ), జూనియర్ కళాశాలల నుండి విద్యార్థులు ఓయూ యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద జరిగే జాతీయ సదస్సుకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్ఆర్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ - పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాదిగ జాతికి చేసిన సేవలు, ఆయన ఆశయాలకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టర్ వేణు, రమేష్, శేఖర్ తో పాటు అన్ని కళాశాలల విద్యార్థులు, ఎమ్ఆర్పీఎస్ మండల అధ్యక్షుడు ఎం. సుధాకర్ మాదిగ, గణేష్ మాదిగ, రమేష్, నరేష్, ఎం. రాజేష్, రాజు, అరుణ్, అంజయ్య, గద్ద రాజు, అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరం కాంగ్రెస్ పార్టీ 38వ డివిజన్ అధ్యక్షుడిగా సయ్యద్ అప్సర్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం నగరం కాంగ్రెస్ పార్టీ 38 వ డివిజన్ అధ్యక్షుడిగా సయ్యద్ అప్సర్ నియమకమైనారు.ఈ సందర్భంగా సయ్యద్ అప్సర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో 38 వ డివిజన్ బాధ్యతలు అప్పగించిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు తుమ్మల యుగంధర్ కు జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ నగర అధ్యక్షులు దీపక్ చౌదరికి తాజా మాజీ కార్పొరేటర్ అలీయా షౌకత్ అలీ కృతజ్ఞతలు తెలిపారు.డివిజన్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.



## విద్యార్థులు, యువత ప్రధాని మోదీని ఆదర్శంగా తీసుకోవాలి...

ం కైతాపురం జితేందర్....

**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్:** ప్రధాని నరేంద్ర మోదీ 25 వసంతాల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ సేవా సంకల్ప్ అభియాన్ - 2026 కార్యక్రమంలో భాగంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో "నా కలలోని భారత్" అంశంపై చిత్రలేఖనం, ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించారు. హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు, పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యదర్శి మాణిక్ రావు మాట్లాడుతూ - ప్రధాని మోదీ జీవితమంతా ప్రజా సేవకే అంకితమని, స్వయం సేవక్ గా, గుజరాత్ సీఎం గా, ప్రధానిగా ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేశారని, యువత, విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు విజేందర్ సింగ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆళ్ల వరప్రసాద్, బీజేపీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, అఖిల్ యాదవ్, రాజశేఖర్, కిరణ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు: బాల శ్రీనివాసరావు

ం అనుమతుల ప్రకారం లేని నిర్మాణాలు కూల్చివేతలు



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** మల్కాజిగిరి జోన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మల్కాజ్గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి బాల శ్రీనివాసరావు హెచ్చరించారు. మల్కాజిగిరి జోన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అనధికార నిర్మాణాలు, అదనపు అంతస్తులపై మల్కాజిగిరి జోన్ టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం చర్యలు తీసుకున్నారు. మౌలాలీ సర్కిల్-4 పరిధిలోని సింహాద్రి నగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన అనధికార నిర్మాణాన్ని సిబ్బందితో వెళ్లి కూల్చివేశారు. మల్కాజిగిరి సర్కిల్ 05 పరిధిలో ప్రశాంత్ నగర్, పి.వి.ఎన్ కాలనీ పరిధిలో నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా నిర్మించిన అదనపు అంతస్తులను కూల్చివేసి పనులను నిలిపివేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి అధికారులు మాట్లాడుతూ భవన నిర్మాణాలు చేపట్టే వారు తప్పనిసరిగా ఎమ్ ఎమ్ సి నుంచి ముందస్తు అనుమతులు పొందాలని స్పష్టం చేశారు. అనుమతి పొందిన ప్లాన్‌కు భిన్నంగా అదనపు అంతస్తులు వేసినా, నిబంధనలు అతిక్రమించినా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కూల్చివేతల కార్యక్రమంలో మౌలాలి ఉప కమిషనర్ బాలకృష్ణ ప్రసాద్ , అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసరావు, చైన్ మెన్ విజయ్ మరియు సిబంది పాల్గొన్నారు.

## ఎన్నికల హామీని నెరవేర్చిన గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్

ం విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

ం మూడు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను ఆంజనేయస్వామి ఆలయం వద్దకు తరలింపు ప్రారంభం



**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం అల్లందేవిచెరువు గ్రామంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపేందుకు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ చర్యలు చేపట్టారు. గ్రామంలోని గుండు లింగస్వామి ఇంటి ముందు రెండు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటంతో పాటు, అక్కడి విద్యుత్ కేబుల్ లైన్లు పాతబడిపోయాయి. దీంతో వర్షాకాలంలో గాలిదుమారాలకు విద్యుత్ లైన్లు తెగిపడి కిందపడిన సందర్భాలు అనేకం చోటుచేసుకున్నాయని గ్రామస్తులు తెలిపారు. దీనివల్ల చిన్నారులు, మహిళలు, ప్రజలు, పశువులకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొంది. ఎన్నికల సమయంలో గ్రామస్తులు ఈ సమస్యను సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ దృష్టికి తీసుకురాగా, అక్కడ ఉన్న రెండు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను మరో ప్రాంతానికి తరలించడంతో పాటు, అదనంగా మరో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం ఉన్న రెండు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లకు మరో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను జోడించి మొత్తం మూడు ట్రాన్స్‌ఫార్మర్లను ఆంజనేయస్వామి ఆలయం సమీపానికి తరలించే పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సహకారంతో విద్యుత్ లైన్ పనులు చేపట్టారు. విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమాన్ని సర్పంచ్ సౌజన్య రాజు గౌడ్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అందిస్తున్న సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "ప్రజల సంక్షేమం, గ్రామ అభివృద్ధే నా ఏకైక లక్ష్యం. ఎవరు ఎలాంటి విమర్శలు చేసినా పట్టించుకోకుండా గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించి పనిచేస్తాను. అభివృద్ధే నా సింగిల్ ఎజెండా" అని సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముఖ్యర్ల కవితా స్వామి యాదవ్, వార్డు సభ్యుడు గుండు లింగస్వామి గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది ఏర్పుల నాగేష్, ఏర్పుల గాలయ్య, ముక్కెర్ల భిక్షపతితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దసరా పండుగ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



**చండూరు,క్రైమ్ మర్రర్:** చండూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు మంగళవారం దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ, చండూరు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని అన్నారు. పండుగ సందర్భంగా వారికి దుస్తులు అందించడం సంతోషంగా ఉందని, వారి సంక్షేమానికి మున్సిపాలిటీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు వాసు, సామ సుజాతయాదవ రెడ్డి, కొన్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న,కలిమికొండ పారిజాతజనార్ధన్, కటకం రమేష్ , కో-ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్, కల్లెట్ల చంద్రకళమారయ్య, మేనేజర్ జి.రాములు, సీనియర్ అసిస్టెంట్ ఏ. సాయిభారద్వాజ్, జూనియర్ అసిస్టెంట్, ఎ. జగన్, వార్డ్ ఆఫీసర్ జి. శ్రీరాములు,బి. సాయిరాం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్లు, పారిశుధ్య సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నిరుపేద కుటుంబానికి సర్పంచ్ కాటం వెంకటేశం ఆర్థిక సాయం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన డాకూరి లింగస్వామి (27) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ కాటం వెంకటేశం వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లింగస్వామిది నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల కోసం రూ. 5,000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే లింగస్వామి స్నేహితులు కూడా ఆర్థిక సహాయం అందిస్తూ అంత్యక్రియల ఏర్పాట్లు చేస్తున్నారు. మృతుడికి ఒక కుమార్తెతో పాటు తల్లి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓర్సు సైదులు, యాదయ్య, ఆనగంటి నరేష్, ఏర్పుల వెంకన్న, ఏర్పుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ప్రసాద్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ కందిమల్ల శశిపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యులు యాదయ్య, ఆనగంటి నరేష్, నీలకంఠం నరేష్, ఏర్పుల నరసింహ, సాగర్ల నాగరాజుతో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. రామన్నపేట లైన్స్ క్లబ్ అధ్యక్షుడు భాస్కరరావు, కార్యదర్శి ఎండి స్మాల్, నరేందర్ రెడ్డి, సింగిరెడ్డి సంజీవరెడ్డి, మరి గోపాల్ రెడ్డి, కొత్త నర్సిరెడ్డి, బొరారెడ్డి తదితర లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనని మర్యాదపూర్వకంగా కలిసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్ :** సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ను జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, పార్కుల అభివృద్ధి, తదితర మున్సిపల్ సమస్యలపై చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారు కమిషనర్ ని కోరారు. ముఖ్యంగా వర్షాకాలం నేపథ్యంలో జూబ్లీహిల్స్, బోరబండ, ఎర్రగడ్డ, వెంగల్ రావు నగర్, రహమత్ నగర్ తదితర ప్రాంతాల్లో నీటి నిల్వ, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నియోజకవర్గంలో చేపట్టాల్సిన నూతన అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించి ప్రతిపాదనలను కమిషనర్ కి అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సృజన గారు, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ మర్యాదపూర్వక భేటీలో ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# తైక్వాండో పోటీల్లో గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల ప్రతిభ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ యునైటెడ్ నల్గొండ డిస్ట్రిక్ట్ క్యూరుగీ అండ్ పూమ్సే ఛాంపియన్‌షిప్ పోటీల్లో చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించి ప్రతిభ కనబరిచారు. అండర్-14 బాలుర విభాగంలో ఏడో తరగతి విద్యార్థి రాధారపు ప్రణయ్ మణిదీప్ గోల్డ్ మెడల్ సాధించగా, బొక్క శ్రీ విష్ణువర్ధన్, ఇల్లందుల విఘ్నేష్ సిల్వర్ మెడల్స్ సాధించారు. బొక్క శ్రీ హర్షవర్ధన్ రెడ్డి బ్రాంజ్ మెడల్ సాధించాడు. అండర్-14 బాలికల విభాగంలో నాలం లోచన అనన్య, జిట్ట మిథిలా సిల్వర్ మెడల్స్ సాధించగా, బత్తుల వేదాన్ షిత బ్రాంజ్ మెడల్ సాధించింది. పతకాలు సాధించిన విద్యార్థులకు చిట్యాల సబ్-ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి పతకాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నతనం నుంచే తైక్వాండో వంటి ఆత్మరక్షణ విద్యలను నేర్చుకోవడం ఎంతో అవసరమని అన్నారు. ఆత్మరక్షణ నైపుణ్యాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఆపద సమయంలో తమను తాము కాపాడుకునే సామర్థ్యాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు



క్రీడలను కేవలం పోటీల్లో పతకాలు సాధించేందుకు మాత్రమే కాకుండా, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకునేందుకు ఉపయోగించుకోవాలని ఎస్సై సూచించారు. గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏయస్ఐ జాన్ రెడ్డి, తైక్వాండో మాస్టర్ పట్టేడ సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము పాల్గొన్నారు..

# జర్నలిస్టులకు ప్రభుత్వం క్యాష్ లెస్ హెల్త్ కార్డు లివ్వాలి

## ముఖ్యమంత్రి కి లేఖలు పంపిన జర్నలిస్టులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా క్యాష్ లెస్ ఈ జె హై ఎస్ హెల్త్ కార్డులను ఇవ్వాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టి యు డబల్ యు జె హెచ్-143 చిట్యాల మండలం అధ్యక్షుడు రేగొండ వేణుమాధవ్ డిమాండ్ చేశారు."టి యు డబల్ యు జె-హెచ్143 రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని" మంగళవారం చిట్యాల లో జర్నలిస్టులు నిర్వహించారు. హెల్త్ కార్డులను ఇవ్వాలని ముఖ్యమంత్రికి జర్నలిస్టులు పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్ట్ బాక్స్ లో కార్డులను పోస్ట్ చేశారు. అనంతరం అధ్యక్షుడు వేణుమాధవ్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజాసమస్యలను పత్రికల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా పత్రికల్లో వార్తలు రాస్తుంటారన్నారు. ఉద్యోగుల్లా నిత్యం పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులకు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఖచ్చితంగా క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా




ఈ జె హై ఎస్ కార్డులు మంజూరు చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమం లో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బుస్సా శ్రీనివాస్, కంభంపాటి సతీష్, కార్యదర్శి చిర్రబోయిన మల్లేష్, టి ఈ యం జై యూ నియోజకవర్గం అధ్యక్షుడు కొల్లోజు శ్రీకాంత్, యూనియన్ మండల ప్రధానకార్యదర్శి చెన్నోజు చంద్రశేఖర్, కోశాధికారి బోడిగె విజయ్ కుమార్, కార్యదర్శి మూడ వెంకటాద్రి, జర్నలిస్టులు పాటి మోహన్ రెడ్డి, జిట్ట నరేష్, అంతటి నాగరాజు, దేశగొని సాయికుమార్ పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో విజయవంతంగా మెగా రక్తదాన శిబిరం

## ం ప్రధాని మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప అభియాన్

**కోదాడ, అక్టోబర్ 06 (క్రైమ్ మిర్రర్):** భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సేవా సంకల్ప అభియాన్' మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా జరిగింది. కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న వారికి రక్తం అందించి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా భావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మెగా రక్తదాన శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.





## రాష్ట్రంలో ప్రతి కురుమకు అండగా కెవైసిఎస్: కుండె వెంకటేష్ కురుమ

**కేవైసీఎస్ ఘట్టుపల్ మండల నూతన కమిటీ నియామకం**

**నల్లగొండ జిల్లా క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు బండారు శంకర్ కురుమ ఆధ్వర్యంలో గట్టుప్పల్ మండల కురుమ యువ చైతన్య సమితి నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు.ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కేవైసీఎస్ అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ పాల్గొన్నారు. గట్టుప్పల్ మండల కురుమ యువ చైతన్య సమితి నూతన మండల అధ్యక్షులుగా కుండే చంద్రయ్య కురుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్లిగా మల్లేష్ కురుమ,ప్రధాన కార్యదర్శిగా బాల మహేష్ కురుమ,ఉపాధ్యక్షులుగా మాలియా హరికృష్ణ కురుమ, బోడిశ వెంకటేష్ కురుమ, కందాల కృష్ణ కురుమ,కార్యదర్శిగా అచ్చిని పవన్ కళ్యాణ్ కురుమ, కోశాధికారిగా వల్లూరి శ్రీశైలం కురుమ నియమితులయ్యారు.సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని రాష్ట్ర అధ్యక్షుడు పిలుపునిచ్చారు.నూతనంగా నియమితులైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి రావుల ఐలయ్య కురుమ, ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు కాలిన మల్లేశం కురుమ, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నం శ్రీకాంత్, ఉపాధ్యక్షులు దెండే మల్లేష్ కురుమ,బండారు శ్రీనివాస్ కురుమ, పాల్గొన్నారు.

## అంకుర ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం నగరంలోని అంకుర ఆసుపత్రిని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు మంగళవారం ఆకస్మికంగా సందర్శించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా ఆసుపత్రిలోని రికార్డులు, లేబొరేటరీ (ల్యాబ్), స్కానింగ్ విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు, ల్యాబ్ పరీక్షల ప్రమాణాలు, స్కానింగ్ సేవల వివరాలతో పాటు సంబంధిత రిజిస్టర్లను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డా. రామారావు మాట్లాడుతూ ఆసుపత్రిలో నిర్వహించే ప్రతి విభాగం ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, అన్ని విభాగాల రికార్డులను ఎప్పటికప్పుడు పక్కాగా నమోదు చేస్తూ, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాన్ని (జశ్రీఱఅఱషaశ్రీ జుర్ఖుఎశ్రీఱంష్ట్రఎవఅ్‌ం ూష్‌) తప్పనిసరిగా పాటించాలని., నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని యాజమాన్యానికి స్పష్టం చేశారు. ఈ తనిఖీ సమయంలో అంకుర ఆసుపత్రి మేనేజర్ కందిమల్ల రామారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# గడ్డి మందు వినియోగంపై కలకలం..!!

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామపంచాయతీ పరిధిలో గడ్డి, పిచ్చిమొక్కల నిర్మూలన కోసం గ్లైఫోసేట్ ఆధారిత కలుపు మందు వినియోగించినట్లు కనిపిస్తున్న ఫొటోలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. అయితే ఈ మందు వినియోగానికి సంబంధించి అధికారిక అనుమతి ఉందా? నిబంధనల ప్రకారం పిచికారీ చేశారా? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం 2021 మే 5న జారీ చేసిన ఉత్తర్వుల్లో గ్లైఫోసేట్‌కు సంబంధించిన కొన్ని మందుల వినియోగంపై ఆంక్షలు విధించిన నేపథ్యంలో సూరారం గ్రామపంచాయతీలో ఈ మందును ఏ నిబంధనల ప్రకారం వినియోగించారన్నది ఇప్పుడు కీలకంగా మారింది.



**ప్రభుత్వ ఆదేశాలు ఒకవైపు..**

పంచాయతీ పరిధిలో కలుపు మందు వినియోగం మరోవైపు.. ఈ రెండింటి మధ్య ఉన్న వాస్తవ పరిస్థితి ఏమిటన్నది సంబంధిత అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

**నిబంధనలు ఏం చెబుతున్నాయి?**

గ్లైఫోసేట్ ఆధారిత మందుల వినియోగానికి సంబంధించి ప్రభుత్వం గతంలో జారీ చేసిన ఆదేశాల నేపథ్యంలో, సూరారం గ్రామపంచాయతీలో జరిగిన వినియోగం వాటికి అనుగుణంగానే జరిగిందా? అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న.

### అనుమతి ఎవరిచ్చారు?

గ్రామపంచాయతీ పరిధిలో గ్లైఫోసేట్ ఆధారిత కలుపు మందును వినియోగించినట్లయితే, దానికి సంబంధించి సంబంధిత శాఖల నుంచి అనుమతి లేదా సిఫారసు తీసుకున్నారా? పంచాయతీ అధికారులు ఏ అధికారి ఆదేశాల మేరకు మందును వినియోగించారు? అన్నది స్పష్టత రావాల్సి ఉంది. పంచాయతీ నిధులతో మందును కొనుగోలు చేసి ఉంటే అందుకు సంబంధించిన కొనుగోలు బిల్లు, నిల్వ వివరాలు, వినియోగ రిజిస్టర్, అధికారిక అనుమతులు, సంబంధిత శాఖల సిఫారసులు వంటి రికార్డులు ఉన్నాయా? అన్నది కూడా పరిశీలించాల్సిన అంశంగా మారింది.

### ఎక్కడ.. ఎంత మేరకు పిచికారీ?

మందును సూరారం గ్రామపంచాయతీ పరిధిలోని ఏ ప్రాంతాల్లో పిచికారీ చేశారు? ఎంత పరిమాణంలో వినియోగించారు? ఏ మోతాదులో కలిపారు? ఎవరి పర్యవేక్షణలో పిచికారీ చేశారు? అనే వివరాలు కూడా అధికారులు వెల్లడించాల్సి ఉంది. ప్రజలు సంచరించే ప్రాంతాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, తాగునీటి వనరులు, పశువులు సంచరించే ప్రాంతాల సమీపంలో మందును వినియోగించారా? లేదా పంటలు లేని ప్రాంతాల్లో మాత్రమే ఉపయోగించారా? అన్నది కూడా అధికారికంగా తేలాల్సి ఉంది.

### అధికారుల వివరణ కోసం ఎదురుచూపులు

సూరారం గ్రామపంచాయతీలో గ్లైఫోసేట్ ఆధారిత కలుపు మందు వినియోగానికి సంబంధించి గ్రామపంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి వివరాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. మందు కొనుగోలుకు అనుమతి ఉందా? వినియోగానికి అధికారిక ఆదేశాలు ఉన్నాయా? సంబంధిత శాఖ నుంచి సిఫారసు తీసుకున్నారా? ఎక్కడెక్కడ పిచికారీ చేశారు?

### ఎంత పరిమాణంలో వినియోగించారు?

వినియోగానికి సంబంధించిన రికార్డులు ఉన్నాయా? అనే ప్రశ్నలకు సమాధానాలు లభిస్తే ఈ వ్యవహారంపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వ నిబంధనలు పాటించారా? లేదా? అన్నది అధికారిక రికార్డులతో తేలాల్సిందే. సూరారం పంచాయతీలో గ్లైఫోసేట్ ఆధారిత కలుపు మందు వినియోగంపై సంబంధిత అధికారులు ఎలాంటి వివరణ ఇస్తారో వేచి చూడాలి.

# పట్టభద్రుల ఓటరు నమోదును విస్తృతంగా చేపట్టాలి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విస్తృతంగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గాల వారీగా నిర్వహిస్తున్న పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని వైఆర్ఆర్ కాంప్లెక్స్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నవంబర్ 1, 2023 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డులో అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరు నమోదును వేగవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ దశరథ్



నాయక్, మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పుట్టా రామ్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ సాహెద్, రాములు నాయక్, కల్వకుర్తి టౌన్ అధ్యక్షుడు ప్రదీప్, మాజీ ఎంపీటీసీ, సింగిల్ విండో డైరెక్టర్ నాగుల నాయక్, సర్పంచులు యాదగిరిరెడ్డి, కృష్ణ, మాజీ కౌన్సిలర్లు తయార్, సైదులు, శ్రీను, మాజీ సర్పంచులు జంగయ్య, అంజినాయక్, శంకర్ నాయక్, యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, ఉప సర్పంచ్ జంగయ్య, మాజీ ఉప సర్పంచులు నిరంజన్, నర్సింహ, మల్లేష్, సత్యనారాయణ, గోపాల్, చంద్రశేఖర్, శేఖర్, బీఆర్ఎస్ నాయకులు చంటి, రమేష్, శ్రీను, వెంకటయ్య, లచ్చిరాం, అశోక్, బర్కం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో అల్పాహారం.. ప్రపంచంలో ఎక్కడా లేదు






**కోదాడ, అక్టోబర్ 6 (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ వేడివేడి అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో మరెక్కడా లేదని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలోనే తొలిసారిగా ఇంత పెద్దఎత్తున విద్యార్థులకు పౌష్టికాహారం అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఉచితంగా భావించకూడదని, అది రాష్ట్ర భవిష్యత్తు మానవ వనరులపై ప్రభుత్వం చేస్తున్న పెట్టుబడిగా చూడాలని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని మునగాల మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థుల కోసం రూ.9.60 కోట్లతో నిర్మించనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడారు.

### 1,020 పాఠశాలలకు ఒకే కిచెన్ నుంచి అల్పాహారం

మునగాలలో నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ సెంట్రలైజ్ కిచెన్ ద్వారా 1,020 పాఠశాలల్లో చదువుతున్న సుమారు 60 వేల మంది విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన వేడివేడి అల్పాహారం అందించనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులకు ఒకే చోట నాణ్యమైన ఆహారం తయారు చేసి సరఫరా చేసే విధంగా కిచెన్‌ను ఆధునిక ప్రమాణాలతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు వారానికి ఆరు రోజుల పాటు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ అందిస్తున్నట్లు వివరించారు. ఇంటి వద్ద వంద మందికి వంట చేయడమే కష్టమైన పరిస్థితుల్లో 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో అల్పాహారం అందించడం సాధారణ విషయం కాదన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, పౌష్టికాహారంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని చెప్పారు. పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తని, ఎదిగే వయసులో వారికి నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తేనే ఆరోగ్యవంతమైన మానవ వనరుగా ఎదుగుతారని అన్నారు.

### సంక్షేమం ఉచితం కాదు.. భవిష్యత్తుపై పెట్టుబడి

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా చూడొద్దని భట్టి విక్రమార్క అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థుల కోసం ప్రభుత్వం చేస్తున్న ఖర్చు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భవిష్యత్తులో తిరిగి ప్రయోజనం చేకూర్చే పెట్టుబడి అని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండటం, పిల్లలు బాగా చదువుకోవడం, మహిళలు ఆర్థికంగా ఎదగడం, రైతులకు పెట్టుబడి సాయం అందడం ద్వారా రాష్ట్ర ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, వడ్డీలేని రుణాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి కార్యక్రమాల ప్రధాన లక్ష్యం పేద కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచడమేనన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగితే మార్కెట్‌లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని, తద్వారా రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం జరుగుతుందని భట్టి వివరించారు.

### బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదు

బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని చేస్తున్న ప్రకటనలపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వస్తామని చెబుతున్న వారు.. అసలు ఏం చేయడానికి వస్తున్నారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లను ఆపడానికి వస్తారా? సన్నబియ్యం పంపిణీ నిలిపివేయడానికి వస్తారా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ఆపడానికి వస్తారా? మహిళలకు అందుతున్న వడ్డీలేని రుణాలను నిలిపివేయడానికి వస్తారా? పేద విద్యార్థులకు అందుతున్న ఆర్థిక సహాయాన్ని ఆపడానికి వస్తారా? అని ప్రశ్నించారు. ప్రజలు అమాయకులు కాదని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

### నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ బీమా

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి భద్రత కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని తీసుకురానున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కుటుంబ యజమానికి అనుకోని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భద్రత కల్పించే విధంగా పథకాన్ని రూపొందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం భద్రతపై భరోసాతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని భట్టి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఒకే పాఠశాలలో కలిసి చదువుకునేలా వీటిని తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంగ్లిష్ మీడియం విద్యతో పాటు క్రీడా మైదానాలు, స్టేడియం, ఇతర ఆధునిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు.

### ప్రజలే మా కుటుంబం

కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంత ప్రజలే తమ కుటుంబమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎప్పుడూ చెబుతుంటారని భట్టి విక్రమార్క అన్నారు. ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే నాయకులు లభించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు అధికారాన్ని ప్రదర్శించేందుకు కాకుండా ప్రజలు అప్పగించిన బాధ్యతను నెరవేర్చేందుకు పనిచేయాలని అన్నారు. ఆ దిశగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతి రెడ్డి దంపతులు పనిచేస్తున్నారని భట్టి విక్రమార్క ప్రశంసించారు. కార్యక్రమంలో భాగంగా మునగాల హెలిప్యాడ్ నుంచి సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ శంకుస్థాపన ప్రాంతం వరకు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు సుమారు 500 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళికాబద్ధంగా చదవాలి...

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పరీక్షల్లో మార్కులు సాధించడం మాత్రమే లక్ష్యంగా కాకుండా, చదివే ప్రతి అంశాన్ని అర్థం చేసుకొని జ్ఞానాన్ని పెంచుకోని, స్పష్టమైన లక్ష్యం, క్రమశిక్షణతో కూడిన చదువు, నిరంతర సాధనతో ప్రతి విద్యార్థి తన కలలను సాకారం చేసుకోవచ్చు అని కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. సింగరేణి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యాలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. వారి చదువు, విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, వసతి, భోజనం తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకొని, ఏవైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థుల ఇంగ్లీష్ పాఠ్యపుస్తకంలోని అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించి, పాఠ్యాంశాలను కేవలం పరీక్షల కోసమే కాకుండా ప్రతి పదం, ప్రతి అంశాన్ని అర్థం చేసుకొని చదవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలను ఇప్పటి నుంచే నిర్దేశించుకొని, అందుకు అనుగుణంగా చదువుకు ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా బైపీసీ విద్యార్థులు వైద్య విద్యను లక్ష్యంగా పెట్టుకున్నట్లయితే నీట్ పరీక్షకు ఇప్పటి నుంచే పద్ధతిగా సన్నద్ధం కావాలని తెలిపారు. పరీక్షలో ఎన్ని సబ్జెక్టులు ఉంటాయి, ఏయే అంశాలకు ఎంత ప్రాధాన్యత ఉంటుంది, ఎన్ని మార్కులు సాధించాల్సి ఉంటుంది వంటి విషయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వైద్య విద్యతో పాటు ఫార్మసీ, ఇతర ఆరోగ్య రంగాలకు సంబంధించిన కోర్సులు, కెరీర్ అవకాశాలపై కూడా విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఒక లక్ష్యం సాధ్యం కాకపోతే తదుపరి ప్రత్యామ్నాయ లక్ష్యం ఏమిటనే దానిపై కూడా ముందుగానే స్పష్టత కలిగి ఉండాలని సూచించారు. మొదట్లో చదివిన విషయాన్ని అర్థం చేసుకోవడంలో లేదా ఇతరులకు వివరించడంలో కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ, నిరంతర సాధనతో కొన్ని నెలల్లోనే ఆ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఏదైనా అంశం అర్థం కాకపోతే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని, అవసరమైతే అందుబాటులో ఉన్న ఇంటర్నెట్, డిజిటల్ వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అయితే ఇంటర్నెట్‌ను కేవలం వినోదం కోసం కాకుండా విద్యాభ్యాసానికి ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థులు సమూహాలుగా కలిసి చదువుకోవాలని, ఒకరికి తెలిసిన విషయాన్ని మరొకరికి వివరించాలని కలెక్టర్ సూచించారు.

